
# జనవాహిణి




ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 | సంచిక :89 | గురువారం 25 , జనవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-

## బాబుకు బెయిల్‌పై సుప్రీంలో ప్రభుత్వం సవాల్

**న్యూఢిల్లీ,జనవరి24**

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్‌ను సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం సవాల్ చేసింది. ఐఆర్ఆర్ కేసులో ఈ నెల 10న చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంలో సవాలు చేసింది. చంద్రబాబు బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ నెల 29న ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో అక్రమాలు జరిగాయని ఏపీలోని జగన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ మేరకు గత ప్రభుత్వ హయాంలో స్కాం జరిగిందని సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబు పేరును కూడా చేర్చింది. అయితే అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు వేయాలని నిర్ణయించారే తప్ప రోడ్డు వేయలేదని, భూసేకరణ జరగలేదని, పైసా నిధులు కూడా ఇవ్వలేదని, అలాంటప్పుడు అధికార దుర్వినియోగం, అవినీతి ఎలా జరుగుతుందని టీడీపీ ప్రశ్నిస్తోంది. రోడ్డు నిర్మాణం జరిగితే దాని వల్ల ఎవరైనా లబ్ధి పొందారేమోనని అనుకోవచ్చుని, ఏదీ జరగకున్నా ఎవరికో లబ్ధి జరిగిందని ఊహించి కేసులు పెడతారా? అని టీడీపీ ప్రశ్నిస్తోంది.



## సీఎం రేవంత్ రెడ్డితో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ

### మూసీ అభివృద్ధిపై చర్చించిన సిఎం

**హైదరాబబాద్,,జనవరి24**

సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్‌తో భేటీ అయ్యారు. లండన్‌లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు సీఎం అలెక్స్ ఎల్లిస్‌తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు. అదే మోడల్‌లో హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింప జేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా మూసీ నదిని అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. కాగా, రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఎకో టూరిజానికి తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారేత్ వైన్ ఒవేన్, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ

### ఇండియా కూటమిలో లుకలుకలు

### బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా,,జనవరి24**

పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె



అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం కాంగ్రెస్ వెంపర్లాడదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు

## మంత్రి పొంగులేటి నివాసానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపాదాస్ మున్షీ



**24**

హైదరాబాద్ తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బుధవారం ఉదయం వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఆహ్వానం మేరకు మున్షీ వారి నివాసానికి వెళ్లారు. ఇంటికి వచ్చిన దీపాదాస్ మున్షీని అతిథి మర్యాదలతో పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాబోవు పార్లమెంట్ ఎన్నికలు తదితర రాజకీయ అంశాలపై ప్రస్తావన జరిగినట్లు తెలుస్తోంది



## వచ్చే నెలలోనే మెగా డిఎస్సీ

### మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

**యాదాద్రి భువనగిరి,**

వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అననారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు ఐదు ఆరు నెలల్లో తీహార్ జైల్లో ఉంటారని అన్నారు. కేటీఆర్ కారు సర్వీసింగ్‌కి పోయిందని అంటున్నారని కారు సర్వీసింగ్ కు కాదు ఫిట్ నెస్ అయిపోయి స్క్రాప్ కింద షెడ్డుకు పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసుతో మాట్లాడుతున్నారని అన్నారు.గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గనికి వచ్చిన మొదటిసారి 100 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

## అయోధ్య విజయంతో మోడీకి కేబినేట్ అభినందన

### జన్మజన్మలకు ఒక్కసారి మాత్రమే వచ్చే అవకాశం

### ఏకవాక్య తీర్మానంతో మంత్రివర్గం తీర్మానం

### అయోధ్యలో రద్దీ తగ్గేవరకు వెళ్లొద్దని మంత్రులకు మోడీ హితవు

**న్యూఢిలీల్లీ,జనవరి24**

అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్ర క్యాబినెట్ బుధవారంనాడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. మోదీని ప్రశంసలతో ముంచెత్తింది. రామమందిర నిర్మాణం జన్మకొకసారి వచ్చే అవకాశం కాదని, జన్మజన్మలకు ఒకసారి వచ్చే అవకాశం అని పేర్కొంది. శతాబ్దాలుగా అయోధ్యలో రామాలయ నిర్మాణం జరగాలన్న ప్రజల ఆకాంక్షలను మోదీ నెరవేర్చారని ఆ తీర్మానం కొనియాడింది.క్యాబినెట్ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తన మంత్రివర్గ సహచరుల తరఫున మోదీని అభినందిస్తూ తీర్మానాన్ని చదవి వినిపించారు. బుధవారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశం ఒక చారిత్రక సమావేశమని ఆయన పేర్కొన్నారు. దేశంలో క్యాబినెట్ సిస్టం మొదలైనప్పటి నుంచి ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో అయోధ్యలో విజయవంతంగా రామాలయ నిర్మాణం జరగడం, ప్రాణప్రతిష్ఠ నిర్వహించడం చరిత్రలోనే ప్రముఖంగా నిలిచిపోతుందని అన్నారు.

## ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

### సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి

### బిఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కెటిఆర్ చురకలు

**కరీంనగర్, ప్రధాన పథినిధి జనవరి24**



ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలను తప్పుపట్టేలా పోస్టులు పెట్టవద్దన్నారు. ప్రజలు ఎప్పుడూ తప్పు చేయరని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి చాటిచెప్పిన సందర్భం సింహగర్జన' అన్నారు. 2001లో ఉద్యమానికి ఊపిరిపోసినా..

మిగతా 2లో

## ఫిబ్రవరి 16న భారత్ బంద్ రాకేష్ టికాయత్ ప్రకటన

**న్యూఢిలీల్లీ,జనవరి24**

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిబ్రవరి 16న భారత్ బంద్‌ను పాటించనున్నట్లు రైతు సంఘం నాయకుడు రాకేష్ టికాయత్ ప్రకటించారు. పంటలకు గరిష్ఠ మద్దతు ధర కల్పించే చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలతో పాటు వ్యాపారులు సైతం తమ నిర్ణయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత్ బంద్ లో సంయుక్త కిసాన్ మోర్చా తో సహా అనేక రైతు సంఘాలు పాల్గొననున్నాయి. రైతులు కూడా ఆ రోజు పొలాలకు వెళ్లకూడదని కోరారు. ఎంఎస్‌పి హామీ చట్టం, నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, పెన్షన్ స్కీమ్‌లు వంటి వాటితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని రాకేష్ టికాయత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణదారులు మాత్రం షాపులు తెరిచి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఇది రైతుల సమ్మె మాత్రమే కాదని.. ఈ సమ్మెలో ఇతర సంస్థలు కూడా పాల్గొంటాయని చెప్పారు. ఈ సమ్మె ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశం పంపాలని కోరారు.

# నేనేం చేశానో మీ అయ్యతో చర్చించేందుకు సిద్ధం

వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న దగ్గర

బహిరంగ చర్చకు రమ్మను

ఎంపీగా కరీంనగర్ కు వేల కోట్ల నిధులు తెచ్చిన

ఇదిగో లెక్కలు ఈ పుస్తకం చదువుకో

నీవల్లే బీఆర్ఎస్ సర్వనాశనమైంది

అయినా అహంకారంలో విర్రవీగుతున్నవ్

నువ్వెంత మొరిగినా కరీంనగర్ లో

బీఆర్ఎస్ కు మూడో స్థానమే

స్మార్ట్ సిటీకి నిధులు మంజూరై నాలుగేళ్లదాకా పనులే జరగకపోయినా నోరు విప్పలే

కేంద్రం నిలదీసిన మాట వాస్తవం కాదా॰ఔ॰ఇదిగో లేఖలు

నేను ఎంపీ అయ్యాక వార్నింగ్ ఇస్తే అధికారులు

దిగొచ్చింది నిజం కాదా?

కేటీఆర్, వినోద్ కుమార్ లపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బరిడి సంజయ్ ఫైర్



# ఫిబ్రవరి 12న 14 వ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## - కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి, జనవరి 24, జనవాహిణి** పిల్లలలో నులిపురుగులను నివారించేందుకు ఫిబ్రవరి 12న 14 వ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ నులి పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలేకపోవడం ,కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పేద పిల్లలు చెప్పులు లేకుండా నడవడం వల్ల వచ్చే అవకాశముందని అన్నారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు 2,52,538 పిల్లలున్నారని గుర్తించడం జరిగిందని వారికి నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 12 న ఆల్బెండజోల్ మాత్రలు వేయించనున్నామని అన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్రను నలిపి ఇవ్వాలని , 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు చప్పరించేలా వేయించాలని అధికారులకు తెలిపారు. ఈ మందులు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని, మధ్యాన్నం భోజనం చేసిన తరువాత పిల్లలు మాత్ర వేసుకునేలా అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఏదేని కారణం చేత ఆ రోజు తప్పిపోయిన పిల్లలకు ఫిబ్రవరి 19 న మాప్ అప్ కార్యక్రమాన్ని నిర్వహించి మాత్రలు అందించాలని అన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు, వసతి గృహాలలో ఏ ఒక్కరి ని విడిచిపెట్టకుండా, ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుండి వచ్చిన వారికి సైతం ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేయించాలని, ఎట్టి పరిస్థితులలో ఇంటికి తీసుకెళ్లేందుకు అనుమతించకుండా చూడాలని, ఇందుకు ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు ,స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మాత్రలు వేసుకున్న తర్వాత పిల్లలకు తాగునీటిని ,బీప్రభుత్వం అందించే ఆల్బెండజోల్ మాత్రలు చాలా శ్రేష్ఠమైనవని, ఒక్క నులిపురుగు నివారణకె రేగాక ఎట్టి ఇన్ఫెక్షన్ లు రాకుండా ఈ మాత్ర పనిచేస్తుందని అన్నారు. అట్టి మాత్రలు వందశాతం పిల్లలు వేసుకునేలా ఫిబ్రవరి 12 న అందరు పిల్లలు పాఠశాలలు, కళాశాలలకు వచ్చేలా క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. , అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు.

ఇట్టి కార్యక్రమంపై గ్రామ, మునిసిపల్ స్థాయిలో ప్రచారం చేయాలన్నారు. పిల్లలు నులిపురుగుల బారిన పడకుండా ఉండేందుకు శుభ్రమైన నీటిని తాగడం, ఆహారంపై ఈగలు దోమలు ఆడకుండా సరైన ఆహారాన్ని తీసుకునేలా చేయడం, భోజనం చేసే ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను శుభ్రంగా ఉపయోగించుకోవడం, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన లాంటివి చేయకుండా ఉండేలా ప్రజలలో, పిల్లలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రధానంగా జిల్లా సంక్షేమ అధికారి, విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలలు ,కళాశాలలకు నులిపురుగుల నివారణ దినోత్సవం పై సమాచారాన్ని పంపడమే కాకుండా మాత్రలు వేయించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల ఆసుపత్రి కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లా అధికారులు దయానంద్, షేక్ సలాం, మురళి కృష్ణ, సునీత, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, రాజేశ్వర్, శ్రీనివాస్ రావు, డాక్టర్ నరసింహం, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఎ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం




**నంద్యాల ప్రతినిధి. జనవరి 24. జనవాహిణి న్యూస్.**

నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నెరవాటి అరుణకుమారి,డాక్టర్ సుసుమ,డాక్టర్ శైలజల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ చైర్ పర్సన్ నాగిని రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతపై నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం రూపొందించిన వీడియోను డాక్టర్ రవి కృష్ణ ఆవిష్కరించారు. బాలికలు,యువతుల కోసం నంద్యాల మిషన్ పింక్ హెల్త్ వాట్సాప్ హెల్ప్ లైన్ ను నాగిని రెడ్డి ఆవిష్కరించారు. డాక్టర్.అరుణకుమారి మాట్లాడుతూ వాట్సాప్ హెల్ప్ లైన్ ద్వారా బాలికలు,యువతుల ఆరోగ్య సంబంధ సందేహాలకు మహిళా వైద్యులు సమాధానాలు ఇస్తారని తెలిపారు. నాగిని రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఈరోజు ముందంజ వేస్తున్నారని,విజయాలు సాధిస్తున్నారని,తల్లిదండ్రులు బాలికలను వారు ఎంచుకున్న రంగంలో రాణించేలాగా ప్రోత్సహించాలని కోరారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దేశంలో వైద్య, ఆరోగ్య రంగంలో వివిధ స్పెషాలిటీ మహిళా వైద్యుల ప్రాధాన్యత పెరుగుతున్నదని,నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం,మిషన్ పింక్ హెల్త్ విభాగం సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధ,కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,డాక్టర్ సహదేవుడు,డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద,డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత,డాక్టర్ సునీత, డాక్టర్ మాధవి,డాక్టర్ లలిత,డాక్టర్ తనూజ,పలువురు మహిళా వైద్యులు,ఆసుపత్రుల మహిళా ఉద్యోగులు,పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం ఏర్పాట్లు చేయండి



## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 24 (జనవాహిని న్యూస్):**

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్స్ లో ఉదయం 9:00 గంటలకు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్య అతిథి సందేశం, పోలీసు గౌరవ వందనం, విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల స్టాల్స్, విఐపి మీడియా ప్రతినిధులకు సంబంధించిన గ్యాలరీలో ఏర్పాటుతో పాటు, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత తదితరులు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

# లివర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు బి పాజిటివ్ రక్తం అందజేత

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...




**కామారెడ్డి జనవరి 24 జనవాహిణి** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శోభ (62) లివర్ వ్యాధితో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రతిభ వైద్యశాలలో బాధపడుతుండడం జరిగింది వారికి అత్యవసరంగా 2 యూనిట్ల బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలురు సంప్రదించడంతో తెలంగాణ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ముస్తాపూర్ సాయి కుమార్ కి తెలియజేయడంతో వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.రక్తదాత సాయికుమార్ ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శప్రాయంగా నిలవడం జరిగిందని రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

# 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి




**కామారెడ్డి, జనవరి 24, జనవాహిణి** జనవరి, 1, 2024 నాటికీ 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. అర్హులైన యువత ఏడాదిలో నాలుగు సార్లు ఓటరుగా నమోదు చేసుకొనుటకు భారత ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ మహిళా సమాఖ్య సభ్యులకు, దేవునిపల్లి,. లింగాపూర్ , రాజంపేట, రామేశ్వరపల్లి తదితర పలు ప్రాంతాలలోని మహిళా గ్రూపు సభ్యులకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం మనకు ఓటు హక్కు కల్పించిందని, ఓటరుగా నమోదు చేసుకున్న యువ ఓటర్లు రాబోయే పార్లమెంటు ఎన్నికలల్లో తమ ఓటు హజ్జు వినియోగిచుకొని తోలి అనుభూతి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో టిఎంసి అధ్యక్షురాలు సంతోషి సభ్యులు సునీత, వాణి అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయబాలిక దినోత్సవం సందర్భముగా మహి కిషోర్ పొండేషన్ వారి ఉచిత సుకన్య ఖాతా ప్రారంభం.




**నంద్యాల ప్రతినిధి. జనవరి 24. జనవాహిణి న్యూస్.**

స్థానిక నంద్యాల పట్టణంలోని పెద్ద పోస్టాపీస్ నందు మహి కిషోర్ పొండేషన్ చైర్మన్ మహేశ్వరమ్మ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా 2వ విడత సుకన్య ఖాతాలను ఉచితంగా ఆడపిల్లలకు అందచేశారు. బాలికలకు సుకన్య పథకం చాలా ప్రయోజనకరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, ఆడపిల్లల భవిష్యత్తుకు ఒక భరోసా పథకము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నంద్యాల హెడ్ పోస్టాఫీస్ పోస్టుమాస్టర్ డి.ఖాసిం వలిగారు మాట్లాడుతూ ఫౌండేషన్ వారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం హర్షనీయమని తెలిపారు. కార్యక్రమం చైర్మన్ మహేశ్వరమ్మతో పాటు డి.ఖాసిం వలి, కె.వెంకటేష్, ఇ.వెంకటేశ్వర రెడ్డి, యం.ఆదినారాయణ, హర్షు బీబీ, ట్రస్టీ వైష్ణవ్, వైదవ్, ఉదయ్ లు పాల్గొన్నారు.

# ఉద్యానవన సాగు చేసి రైతులు
# అధిక లాభాలు పొందాలి

**- పండ్ల తోటల సాగు కోసం శాస్త్రవేత్తలు సూచనలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**









**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 24 (జనవాహిని న్యూస్):** ఉద్యాన పంటలు సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మామిడి సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ బి.నీరజ ప్రభాకర్, శాస్త్రవేత్తలు, అధికారులతో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యానవన పంటల సాగులో సైంటిస్టుల, అధికారుల సలహా సూచనలు తీసుకుంటూ పంటల దిగుబడులను పెంచుకుంటూ లాభాల బాటలో కొనసాగాలన్నారు. వికారాబాద్ ప్రాంతం అన్ని పంటలను సాగు చేసేందుకు అనుకూల వాతావరణం ఉందని రైతులు ఉద్యాన పంటలు సాగు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగుకై ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం స్థాపించేందుకు భూమి సేకరణకు సిద్ధమవుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో వికారాబాద్ జిల్లా అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని ఉద్యానవన పంటలో భాగంగా కూరగాయలు, పండ్లు, పూల తోటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లాలో 13వేల ఎకరాల విస్తీర్ణంలో మామిడి సాగు జరుగుతుందని తెలిపారు. ఉద్యానవన పంటల సాగుకై జిల్లా యంత్రాగం పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతగిరి రైతు ఉత్పత్తి సంస్థను ఏర్పాటు చేసి మామిడి పండ్లను దేశ, విదేశాలకు కూడా ఎగుమతి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో కూరగాయల సాగుకు కృషి చేయాలి: వైస్ ఛాన్సర్ నీరజ ప్రభాకర్ ఉద్యానవన పంటలతో పాటు జిల్లాలో కూరగాయల సాగుకు హలో అధికారులు, రైతులు కృషి చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ బి. నిరజా ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో కూరగాయలు, పూలు, పండ్ల సాగు విస్తీర్ణం పెంచాలని ఆమె తెలిపారు. అదేవిధంగా అంతర్ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. యువ రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉద్యానవన సాగుకు ముందుకు వెళ్లాలని సూచించారు. ఉత్తర భారతదేశానికి, ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా పంటల సాగును పెంచే దిశగా ఉండాలని తెలిపారు. రైతుల బిడ్డలుగా ఉండి వారసత్వంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. తక్కువ వనరులతో ఎక్కువ లాభం పొందే ఉద్యానవన పంటలను సాగు చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. పంటలు వేసే క్రమంలో ఒకే పంటను ఎక్కువ మోతాదులో వేయకుండా దఫా దఫాలుగా వేయాలని ఆమె సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ సంచాలకులు భగవాన్ , అపెడ ఏజిఎం ఆర్.పి. నాయుడు, ఉపసంచాలకులు మధుసుదన్, ఎఫ్ పి ఓ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఏ ఆర్ ఫామ్ ఎండి మమ్మద్ రఫీ, ఉద్యానవన శాఖ అధికారులు కమల, వైజయంతి, అర్చన, విజయ్ కుమార్ లతో పాటు బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారిణి గుత్తా జ్వాలా, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# పూడూర్ కస్తూరిబా విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం...




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 24 (జనవాహిని న్యూస్ ):** జిల్లా మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది .ప్రతి సంవత్సరం జనవరి, 24న జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి తెలిపారు.

నేటి బాలికలే రేపటి తల్లులని, ఈ సమాజంలో బాల బాలికలు ఇద్దరు సమానం వారిని సమానంగా చదివించడం మరియు పెంచడం మనందరి బాధ్యత, బాలికలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలందించడం జరుగుతుంది కాబట్టి బాలికలు విద్య , వైద్యపరంగా ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు ఆడపిల్లల్ని మగపిల్లలతో సమానంగా పెంచాలని వారికి చిన్నప్పటి నుంచి అన్ని విద్యలను నేర్పించాలని అలాగే నేటి బాలికను కాపాడుకోవడం సమాజంలో అందరి బాధ్యత అని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ "ప్రశాంతమైన రేపటి కోసం - బాలికలకు సాధికారత కల్పించటం" పిల్లలు కొత్తతరం టెక్నాలజీ ఉపయోగించుకొని దానికి అనుగుణంగా అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. పూడూరు గ్రామంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాలికల హక్కులపై ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే పూడూరు లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో



విద్యార్థి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని చెస్ బోర్డు మరియు క్యారం బోర్డు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (%జణూా) ాూ%వెంకటేశ్వరమ్మ, మహిళ సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ బలరాం జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్, రాజు నాయక్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఫాతిమా బేగం, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26 జెండా పండుగ సందేహానికి, సముచిత వివరణ

**(జనవహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)**

ఆగస్టు 15 న జెండా ఎగరవేయడానికి మరియు జనవరి 26 నాడు జెండా ఆవిష్కరించడానికి తేడా ఏంటో తెలుసా..? ఖచ్చితంగా అన్ని తెలిసిన మేధావులం.. తెలిసి తప్పు చేయొద్దు తెలవకపోతే తెలుసుకొని సరిదిద్దుదాం..మరచిపోవద్దుఆగస్టు 15, 1947న స్వేచ్ఛావాయువులు పీల్చుతూ భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అందుకే, ప్రతి ఏటా ఈ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ తేదీన దేశవ్యాప్తంగా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా.. ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ రోజున దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. అయితే ఆగస్టు 15న జెండా ఎగరవేయడానికి.. జనవరి 26న జెండా ఆవిష్కరించడానికి మధ్య చిన్న తేడాఉంది.ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఆగస్ట్ 15 రోజున, జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశారు. స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు. ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది.

గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా లిత్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పుతారు. ఇలా త్రివర్ణ పతాకాన్న ఆవిష్కరించారు.

# జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు

**- బాలికలను రక్షిద్దాం.. చదివిద్దాం**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**కామారెడ్డి, జనవరి 24, జనవాహిణి**

బాలికలను రక్షిద్దాం.. చదివిద్దామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బుధవారం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దామని, వారి బంగారు భవితకు పునాది వేద్దామని తెలిపారు. ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు ఇంటికి వెలుగుగా భావించాలని సూచించారు. ఆడపిల్లలను చదివించి, ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా చూడాలన్నారు. ఆడపిల్లల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల భావితరాలకు ప్రాణవాయువు లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య, సిడిపివో శ్రీలత, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ప్రకటించడం గర్వకారణం.

**- నాయిబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లుగాల్ల సుబ్బరాయుడు.**




**నంద్యాల ప్రతినిధి. జనవరి 24. జనవాహిణి న్యూస్.**

బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ప్రకటించడం నాయి బ్రాహ్మణ జాతికి గర్వకారణమని, నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లుగాల్ల సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షౌర సాంప్రదాయ కుటుంబం నుండి అంచలంచలుగా బీహార్ రాష్ట్ర రాజకీయాలలో ఎదిగారని తెలిపారు. విలువలతో ఒదిగి బడుగు, బలహీన వర్గాల పెన్నిధిగా సమసమాజ దార్శనికుడిగా నిలిచారని తెలిపారు. నాయి బ్రాహ్మణులకు వారు మార్గదర్శి అని తెలిపారు.

# జిల్లా బిజెపి నూతన అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నీ కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



పటాన్చెరు జనవరి 24 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ః

బీసంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలుగా నియమింపబడిన గోదావరి అంజి రెడ్డి ని పటాన్చెరువు మండలం నుండి జిల్లా మండల బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవేంద్ర గౌడ్, బాల్ రెడ్డి, బాపిరాజు గౌడ్, మధుకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, వీరేశం, సురేష్, ధనరాజ్ గౌడ్, విష్ణువర్ధన్, బాలరాజు గౌడ్, సుధాకర్ రెడ్డి, నాగరాజు, సిహెచ్ మల్లేష్, బిక్షపతి, గోపాల్ చారి, శ్రీకాంత్, వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, రవీందర్, రాజేష్, వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, క్రాంతి కుమార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల ను పరిశీలించిన ఆర్జీ3 ఇంచార్జి జీ .ఎం



శ్రీ ఎన్. రాధా కృష్ణ పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్. రిపోర్టర్ రమేష్)

ఈనెల 26న జరిగే 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను బుధ వారం ఆర్జీ3 ఇంఛార్జి జి.ఎం శ్రీ ఎన్. రాధాకృష్ణ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, నిర్దేశించిన పనులను, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వేడుకలలో ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయలని కోరారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సివిల్ డీ .జీ.ఎం.పద్మరాజు, ఫారెస్ట్ డీ.జీ.ఎం బి.కర్ణ, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి,ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ. లక్ష్మీనారాయణ, డీ.వై.పీ.ఎం గుర్రం శ్రీహరి తదితరులు ఉన్నారు.

# అభిరుచి మధు రూటే సపరేటు.

## - చాపకింద నీరులా పావులు కదుపుతున్న అభిరుచి మధు.

## - ఆర్యవైశ్య ప్రముఖులు మొదటి టార్గెట్.



నంద్యాల ప్రతినిధి. జనవరి 24. జనవాహిణి న్యూస్.

నంద్యాల పట్టణంలో ఎన్నికల వేడి వేసవిని తలపిస్తుంది. టికెట్టు టెన్షన్,గెలుపు టెన్షన్,ఆకర్షణ టెన్షన్ తో నాయకులు తలలు పట్టుకుంటున్నారు. వైసిపి,టిడిపి లో టికెట్టు లొల్లి కొనసాగుతుంది. ఎవరికి వారు,తమకే అంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే చాపకింద నీరులా తన స్టైల్ తనదే అన్న రీతిలో గుట్టు చప్పుడు కాకుండా అభిరుచి మధు పావులు కదుపుతున్నారు. నంద్యాలలో బీజేపి కి జోష్ నింపారు. బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నంద్యాల రాకతో బీజేపి శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. ఈ నేపథ్యంలోనే బలాన్ని పెంచుకోవడానికి మొదటి టార్గెట్ గా ఆర్యవైశ్య సామాజిక వర్గాలను కలవడం మొదటి స్టెప్ గా నిర్ణయించుకొని జేవిసి.ప్రసాద్ ను కలిశారు. భవిష్యత్తులో ఆయన ఊహలు ఎవరికి అందనంతగా ఉండనున్నట్లు తెలుస్తోంది.

# సొంతూరుపై మమకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూలు, సాక్సులు పంపిణి

పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

కల్వచర్లలోని మారుతినగర్ వాస్తవ్యులు కీ?శే? సౌమిత్రి నారాయణచార్యులు (శాస్త్రులు అయ్యగారు), విశ్రాంత ప్రభుత్వపాఠశాల ప్రధానాచార్యులు, పంచాంగ, వాస్తు సిద్ధాంతి గారి స్మారకార్థం వారి కుమారులు హైదరాబాద్ చిలుకలగూడ కట్టామైసమ్మ ఆలయ ప్రధాన పూజారి శ్రీ సౌమిత్రి తిరుమలాచార్యులు కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలల 144మంది విద్యార్థులకు సుమారు 35000 రూపాయలతో ఖరీధుచేసిన షూలు, సాక్సులను వారి తల్లిగారైన శ్రీమతి సౌమిత్రి సుగుణమ్మగారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతశ్రేణిలో ఉతీర్ణులవ్వాలని, ఈయేడు పదవ తరగతి విద్యార్థులందరు పదిగ్రేడు సాధించాలని, అందులో మొదటి ముగ్గురు విద్యార్థులకు నగధు పారితోషికంగా రూ? 5000/-, 3000/-, 2000/- అందజేస్తానని ప్రకటించారు.


ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పద్మ, యంపిడివో ఇనుముల రమేష్, యంపిటీసి కొట్టె సందీప్, ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శోభన్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు వనజ, గుండేటి సత్యనారాయణ, పిఈటి శైలజ, శావ సురేష్, గనెముక్కుల శ్రీనివాస్ చారి, జంగిలి తిరుపతి, తదీతరులు పాల్గొన్నారు.



# నాలుగేళ్లుగా అలుపెరగని పోరాటం చేసిన వై జె ఎస్ యువ నాయకులు మోరే గణేష్

కరీంనగర్:శంకరపట్నం (జనవాహిణి బ్యూరో భానుబాబు )

నాలుగేళ్లుగా అలుపెరగని పోరాటం చేసిన వై జె ఎస్ యువ నాయకులు మోరే గణేష్ గాజుల మల్లయ్య కు న్యాయం చేసిన లోకయుక్త కమిషన్



Tel./Fax.23241614
/By RPAD/

INSTITUTION OF LOKAYUKTA OF TELANGANA

H.No.5-9-49, Basheerbagh, Hyderabad-500 063.

PROCEEDINGS .NO.1174/2021/B1/LOK/32/2024/Date: 02.01.2024

To

Sri More Ganesh
s/o. M.Mallesh,
H.No. 5-4/3A,
Molangur Village,
Shankarapatnam Mandal,
Karimngar District - 505470,
T.S.

Ref :- By the final order of the Hon'ble Lokayukta, dated:-27.12.2023, as observed in the enclosed order.

Sir/Madam,

Your Complaint filed on 04.10.2021 against The District Collector, Karimnagar District, is disposed off as per the enclosed order.

REGISTRAR

Encl: Copy of final order, dated:-27.12.2023

శంకరపట్నం మండలం మక్త గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 901 లో 17 గుంటల భూమిని గంగా కావేరి సీడ్ కంపెనీ ఆవరించిందని నాలుగేళ్ల క్రితం పక్షవాతంతో బాధపడుతున్న బాధితుడు మల్లయ్య ను మంచంపై మోసుకెళ్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలియడం జరిగినది ఆ తర్వాత గంగ కావేరి యజమాన్యం మోరే గణేష్ పై హైకోర్టులో పలు అక్రమ కేసులు పెట్టారు ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా మల్లయ్య కుటుంబం కోసం అనేక రకాలుగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ లోకయుక్తను ఆశ్రయించడం జరిగినది నాలుగేళ్ల తర్వాత లోకయుక్త కమిషన్ మల్లయ్య కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా ఫైనల్ నిర్ణయం తీసుకోవడంతో



మల్లయ్య కుటుంబం తెలంగాణ యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్ ఆనందం వ్యక్తం చేశారు అంతేకాకుండా ప్రజలకు అనేక రకాలుగా అనారోగ్యాలకు గురిచేస్తున్న గంగా కావేరి సీడ్ కంపెనీని పొల్యూషన్ బోర్డు గతంలో క్లోజింగ్ ఆర్డర్ ఇచ్చి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అడ్డి కంపెనీ మూసే అంతవరకు చివరి రక్తం బొట్టు వరకు పోరాడుతామని తెలియపరిచినారు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా చివరకు న్యాయమే గెలిచిందని పొల్యూషన్ బారి నుండి ప్రజలు కాపాడుకోవడం కోసం తిరిగి లోకయుక్తను ఆశ్రయిస్తామని తెలియపరిచారు

# మైనర్ బాలిక మృతిపై విచారణ చేయించండి...దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించండి..ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి.



నంద్యాల ప్రతినిధి. జనవరి 24. జనవాహిణి న్యూస్.

మైనర్ బాలిక మృతిపై పోలీసు అధికారులు ఉన్నత స్థాయిలో విచారణ చేపట్టి దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి జిల్లా పోలీసు ఉన్నత అధికారులను కోరారు. ఇటీవల నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామం సమీపంలోని శిల్పావెంచర్లో దళిత కుటుంబానికి చెందిన మైనర్ బాలిక మృతి చెందిన ఘటనపై మాజీ మంత్రి అఖిలప్రియ ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డిపై హత్యారోపణ చేస్తూ మీడియా సమావేశం నిర్వహించి అసత్యపు,దుష్ప్రచారాలు చేయడం జరిగిందని,ఈ విషయాలను ఖండిస్తూ బుధవారం స్థానిక వైఎస్సార్సీపీ శ్రీశైలం నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి ఘనపై చేసిన ఆరోపణలకు సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ తన వెంచర్లో బాలిక మృతి చెందిన సంఘటన ఎంతో దురదృష్టకరం అన్నారు. ఈ ఘనటనలో తను ప్రమేయం ఉందని మాజీ మంత్రి అఖిలప్రియ అసత్యపు ఆరోపణలు చేసి రాజకీయం చేయడం తగదన్నారు. ఎన్నికల సీజన్ వచ్చింది,తమపై బురదజల్లేందుకు ఇటువంటి వాక్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇటుంటి సీజనల్ పొలిటీషియన్స్ చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మరని తెలిపారు. తరచూ మీడియా సమావేశాలు పెట్టడం ప్రతిసారి తమపై అసత్యపు ప్రచారాలను చేయడం ఈ సీజనల్ రాజకీయనాయకులకు సర్వసాధారణంగా మారిందన్నారు. బాలిక మృతి ఆత్మహత్యనా,హత్యనా అన్న విషయాలను పోలీసుల విచారణలో తేలుతుందన్నారు. ఎటువంటి విచారణకైనా తాను సహకరిస్తానని పేర్కొన్నారు.

# అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం నేరమా? తప్పుడు ప్రచారం మానుకోండి?



## - దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు?
## - పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

<u>పటాన్చెరు జనవరి 24 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)</u>బీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జారీ అయిన జీవోలు అమలు చేయాలని విన్నవించాం అమలు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు
నియోజకవర్గ అభివృద్ధి కోసం వందసార్లు అయినా కలుస్తాం పరిష్కారం కోసం పోరాటం చేస్తాంకెసిఆర్ ఆశీర్వాదంతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించాపటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్ వెంటే నడుస్తామని.. కెసిఆర్ ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించామని.. నమ్ముకున్న ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎన్నిసార్లైనా కలుస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సహచర శాసనసభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు..బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ఆశీర్వాదంతో మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ ప్రజల నమ్మకంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరిగిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం కల్పిద్దామని అధికారం కట్టబెట్టారని.. ఈ నేపథ్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో మంజూరైన జీవోల అమలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందే తప్ప.. ఎటువంటి రాజకీయ ఉద్దేశాలు లేవని ఆయన విస్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లైనా సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని ఈ విషయంలో ఎటువంటి అనుమానాలకు తావు లేదని తెలిపారు.సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో పోరాటాలకు సైతం సిద్ధమని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులను కలిశారని అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం తాము ముఖ్యమంత్రి కలిశామని ఈ అంశంపై రాజకీయ దుష్ప్రచారం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు.రాజకీయ వైరుధ్యాలు ఉంటే రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని కలవడం తప్పా అని ప్రశ్నించారు.కాకమ్మ కబుర్లు చెబుతూ అధికార కాంగ్రెస్ పార్టీ కాలం వెళ్లదీస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని తెలిపారు.సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు మానుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాణిక్ రావు జహీరాబాద్ ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
### - జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



<u>సంగారెడ్డి జిల్లా జనవరి 24 (జన వాహిని న్యూస్ ప్రతినిధి</u> జిల్లా బ్యూరో శ్రీనివాస్): సంగారెడ్డి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రూపొందించిన 2024 నూతన డైరీని మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, జర్నలిస్ట్ సమస్యల పట్ల సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని కలిసి ఆమెకు నూతన సంవత్సర డైరీని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ డైరీలో ఎంతో విలువైన సమాచారం అందించారని, అందుకు అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టులు ప్రజోపయోగకరమైన అంశాలపై సూచనలు, సలహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి నాగభూషణం, అసోసియేషన్ సభ్యులు ఎర్ర వీరేందర్ గౌడ్, సునీల్, పుండరీకం, రాజేష్, ఆంజనేయులు, నర్సింలు, బక్కప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బిజెపి నూతన అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నీ కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



<u>పటాన్చెరు జనవరి 24 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)</u> బీసంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలుగా నియమింపబడిన గోదావరి అంజి రెడ్డి ని పటాన్చెరువు మండలం నుండి జిల్లా మండల బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవేంద్ర గౌడ్, బాల్ రెడ్డి, బాపిరాజు గౌడ్, మధుకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, వీరేశం, సురేష్, ధనరాజ్ గౌడ్, విష్ణువర్ధన్, బాలరాజు గౌడ్, సుధాకర్ రెడ్డి, నాగరాజు, సిహెచ్ మల్లేష్, బిక్షపతి, గోపాల్ చారి, శ్రీకాంత్, వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, రవీందర్, రాజేష్, వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, క్రాంతి కుమార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గమునకు అబ్జర్వర్ గా నంద్యాల జిల్లా ప్రముఖ న్యాయవాది టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి ని నియమించిన అధిష్టానం.



<u>నంద్యాల ప్రతినిధి. జనవరి 24. జనవాహిణి న్యూస్.</u>
అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లో రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది అనే కార్యక్రమం ఈనెల 27వ తారీఖున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి 2024లో సంవత్సరంలో కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాకతో రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది బహిరంగ సభకు లక్షల మందిని జన సమీకరణ తరలించుట కొరకు నేతలు అందరూ ఈరోజు సమావేశం కావడం జరిగింది. సమావేశంలో సీనియర్ న్యాయవాది టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి ఉరవకొండ నియోజకవర్గమునకు అబ్జర్వర్గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గారితో,మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు గారితో,అనంతపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి గారితో పరిచయం అనంతరం జరగబోయే సభకు జన సమీకరణ చేయుటకు నాయకులందరూ సమాయత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్,తదితర నాయకులందరూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేయుట కొరకు సుమారు మూడు గంటలు చర్చించడం జరిగింది. ఈనెల 27వ తారీఖున ఉరవకొండ నియోజకవర్గంలో జరగబోయే భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేయుటకు సమాయుత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో తాతిరెడ్డి తులసి రెడ్డి తో పాటు ఆయన తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు జూనియర్ న్యాయవాది తాతిరెడ్డి మనీష్ రెడ్డి, టిటిఆర్ అసోసియేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల కొరకు నిర్వహించిన పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్.

<u>నంద్యాల ప్రతినిధి. జనవరి 24. జనవాహిణి న్యూస్.</u>



నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల కొరకు పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించినారు. ఈ కవాతు రిహార్సల్స్ నందు ఆర్.ఐ సుధాకర్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీ గారికి గౌరవ వందనం సమర్పించి,కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా,ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా,అనంతరం అతిధిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు. ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు,ఏఆర్ పోలీసులు,సివిల్ పోలీసులు,హెూంగార్డ్స్ సిబ్బంది,ఎన్.సి.సి,స్కౌట్ విద్యార్థులు,పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని,26వ తేది శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు,ఏఆర్ అదనపు ఎస్పీ.చంద్రబాబు,ఆర్.ఐ లు సుధాకర్,మంజునాథ్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం

## జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్

<u>పటాన్చెరు జనవరి 24 (జనావాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)-</u>బీ
జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నేడు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య అతిథులు విచ్చేస్తున్న సందర్భంగా భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్య అతిథిగా మల్లికార్జున కార్గే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపిటిసిలు సర్పంచులు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలపడం జరిగింది.



జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం

# స్నేహితుల మధ్య నమ్రత పుట్టినోజు వేడుకలు

సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత శిరోద్కర్ తన పుట్టినరోజుని హైదరాబాదులో ఎంతో సంబరంగా జరుపుకున్నారు. మహేష్ బాబు జర్మనీలో ప్రత్యేక శిక్షణ కోసం వెళ్లారు, బహుశా నమ్రత పుట్టినరోజుని మహేష్ ఇలా మిస్ అవటం ఇదే మొదటి సారి ఏమో. అయితే నమ్రత తన స్నేహితులు చాలామందిని పిలిచారు, అందరూ హాజరయ్యారు. అలాగే తన కుటుంబ సభ్యులు కూడా చాలామంది హాజరయ్యారు. ఈసారి పుట్టినరోజు ఎంతో సంబరంగా, ఒక మంచి జ్ఞాపకంగా చేసుకున్నారు నమ్రత. మహేష్ బాబు సోదరీమణులు మంజుల, ప్రియదర్శిని, పద్మావతి తో పాటు రమేష్ బాబు భార్య కూడా నమ్రత పుట్టినరోజు సంబరాలకు హాజరైన వారిలో వున్నారు. ఇక తన పిల్లలు సితార, గౌతమ్ కూడా నమ్రత దగ్గరే వున్నారు. చాలామంది సెలెబ్రిటీలు హాజరయ్యారు. నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మణి వచ్చినవారిలో వున్నారు. అలాగే అల్లు అర్జున్ భార్య అల్లు స్నేహ రెడ్డి కూడా ఈ పుట్టినరోజుకి హాజరయ్యారు.

ఇక పింకీ రెడ్డి, దీప్తి రెడ్డి, మంజుల రెడ్డి ఇలా చాలామంది నమ్రత పుట్టినరోజుకి హాజరైన వారిలో వున్నారు. సినీ నటి కీర్తి సురేష్ కూడా హాజరైనట్టుగా తెలుస్తోంది. అలాగే నమ్రత స్నేహితులు చాలామంది వచ్చి ఈ వేడుకని మరింత సంబరంగా ఉండేట్టు చేశారు. ఇప్పుడు ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వున్నాయి.









# రష్మి జై శ్రీరామ్ పోస్ట్‌కు నెటిజన్ల విపరీత వ్యాఖ్యలు


## ఘాటుగా రిప్లై ఇచ్చిన అమ్మడు



టాలీవుడ్ నటి రష్మి గౌతమ్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా బుల్లితెరకు పరిచయమై ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతకుముందు సినిమాల్లో నటించినా ఈ భామకు పెద్దగా గుర్తింపురాలేదు. ఈ షో ద్వారా వచ్చిన క్రేజ్‌తో బిగ్ స్క్రీన్‌పై అప్పుడప్పుడు మెరుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. ఇదిలావుంటే రష్మి తాజాగా ఓ నెటిజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవంపై ఆనందం వ్యక్తం చేస్తూ రష్మి ఇటీవల ఒక పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్‌పై నెటిజన్ రిప్లయ్ ఇస్తూ.. కాషాయపు రంగు చీర కట్టి.. అన్నీ చెడ్డ పనులు చేస్తున్నావు. అంటూ కాస్త అసభ్య పదజాలం వాడాడు. దీంతో రష్మికి మండిపోయినట్టుంది. ఆ ట్వీట్‌కు రిప్లై ఇస్తూ గట్టిగా కౌంటర్లు వేసింది. నేనేమైనా బిల్లులు కట్టకుండా డబ్బులు ఎగ్గొట్టానా? లేదా నా తల్లిదండ్రుల్ని రోడ్డున వదిలేశానా? నా కుటుంబ బాధ్యతలు తీసుకోలేదా?.. ట్యాక్సులు కట్టలేదా?.. నేనేమైనా అసాంఘిక కార్యకలాపాలు, అకృత్యాలు చేశానా? ఎవరి దగ్గరైనా డబ్బులు లాగేసుకున్నానా? మీ దృష్టిలో అసభ్యకరమైన పనులంటే ఏమిటి? ఈ మధ్య కాలంలో ఇలాంటి మాటలు ఎక్కువగా వింటున్నా. పదే పదే ఈ పదంతో నన్ను టార్గెట్ చేస్తున్నారు.. నా వరకు దేవుడి అందరి వాడు. సనాతన ధర్మంలోని మంచి విషయం అదే అంటూ రష్మి గౌతమ్ గట్టి కౌంటర్ ఇచ్చింది.

# ఈ యేడు పలు సినిమాలపై ఆసక్తి

## షూటింగ్ తదితర సమస్యలతో విడుదలలో ఆసల్యం



రానున్న నెలల్లో తెలుగు ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురు చూసే సినిమాలు చాలానే వున్నాయి. రామ్ పోతినేని, పూరి జగన్ కాంబినేషన్ లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్', ఎన్టీఆర్, కొరటాల శివ చేతులు కలిపిన 'దేవర' పార్టు వన్, అల్లు అర్జున్ తో దర్శకుడు సుకుమార్ చేస్తున్న 'పుష్ప 2' ఇంకా ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడి'. ఇందులో కొంచెం బడ్జెట్ ఎక్కువ వున్న సినిమాలు వున్నాయి, సీక్వెల్స్ వున్నాయి. పైన చెప్పిన సినిమాలు అన్నీ విడుదల తేదీలు అధికారికంగా ప్రకటించారు, ఇంకా రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ లో వస్తున్న 'గేమ్ చెంజర్' విడుదల తేదీ ప్రకటించలేదు కానీ ఆ సినిమా కూడా ఈ సంవత్సరమే విడుదలవుతుంది. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలన్నీ విడుదల తేదీలు ప్రకటించినా ఈ సినిమాలన్నీ వాయిదా పడే అవకాశం వుందని అంటున్నారు. పూరి జగన్, రామ్ పోతినేని సినిమా ఇంకా షూటింగ్ చెయ్యాల్సి ఉందని, అదీ కాకుండా ఆ సినిమాకి కొంచెం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓటీటీ, శాటిలైట్ హక్కులు ఇంతకు ముందులా పోవటం లేదని, అది కూడా ఒక కారణం అని అంటున్నారు. అందుకని ఈ సినిమా మార్చి నుండి వేసవి సెలవుల్లో విడుదల ఉండొచ్చు అని అంటున్నారు. దీనిమీద ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇక ఎన్టీఆర్, కొరటాల శివ సినిమా 'దేవర' కూడా చాలా షూటింగ్ ఉందని, ఈ సినిమాకి ముఖ్యంగా కంప్యూటర్ గ్రాఫిక్స్ పని చాలా ఉందని అందుకని ఈ సినిమా అనుకున్న తేదీకి రాకపోవచ్చు అని అంటున్నారు. ఈమధ్యనే ఇందులో విలన్ గా నటిస్తున్న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ గాయాలు పాలై ఆసుపత్రిలో చేరారు. అతను కోలుకొని మళ్ళీ సెట్స్ కి రావటానికి కొంచెం టైము పడుతుంది అని, అప్పుడు షూటింగ్ లో డిలే ఉండొచ్చు, అందుకని సినిమా విడుదల వాయిదా వేయడానికి అవకాశం ఉందని అంటున్నారు.ఇక ప్రభాస్, నాగ్ అశ్విన్ ప్రతిష్టాత్మకంగా చేస్తున్న 'కల్కి 2898 ఏడి' అనే సినిమా కూడా ఇంకా చాలా గ్రాఫిక్ పని వుంది, షూటింగ్ కూడా కొంచెం చెయ్యాల్సి వుంది అని వార్తలు వస్తున్నాయి. అందుకని ఈ సినిమా కూడా అనుకున్న తేదీకి కాకుండా వాయిదా పడే అవకాశం వుంది అని అంటున్నారు. ఇది పాన్ ఇండియన్ సినిమాగా విడుదల అవుతుంది కాబట్టి, ఈ సినిమాకి హిందీ సినిమాలు ఏమీ పోటీ లేకుండా వున్న తేదీని చూసి విడుదల చేస్తారు అని అంటున్నారు. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకోన్, దిశా పటాని, దుల్కర్ సల్మాన్ లాంటి చాలామంది స్టార్స్ నటిస్తున్నారు. ఇంకా రానా దగ్గుబాటి కూడా వున్నారు అని అంటున్నారు. షూటింగ్ కూడా చెయ్యాల్సింది ఉందని అందుకని ఈ సినిమా వాయిదా పడే అవకాశం వుంది అని అంటున్నారు. ఇక 'పుష్ప 2' షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. దర్శకుడు సుకుమార్ తాను అనుకున్న అవుట్ ఫుట్ సరిగా వచ్చేవరకు తీస్తాడు. విడుదల తేదీ ప్రకటిం చేసాం కదా అని తొందరగా తీసే స్వభావం కాదు అతనిది. ఇంకా చాలా షూటింగ్ చెయ్యాల్సి వుందని అంటున్నారు. సినిమా మొత్తానికి హైలైట్ గా ఉండబోతున్న గంగమ్మ జాతర పాట ఒక్కటే సుమారు ఒక నెల రోజుల పాటు చిత్రీకరించారని తెలిసింది. అదీ కాకుండా నీళ్లలో ఒక పోరాట సన్నివేశం ఉందని, దానికి హోమ్ వర్క్ చెయ్యడమే నెల రోజులు అయిందని, దానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో చేశారు అని తెలుస్తోంది. ఇప్పుడు ఆ పోరాట సన్నివేశం చిత్రీకరించాల్సి వుంది. ఇక ఈ సినిమాలో కేశవ పాత్ర చేసిన జగదీశ్ అరెస్టవటంతో అతనితో చెయ్యాల్సిన సన్నివేశాలు డిలే అయ్యాయని కూడా తెలిసింది. అతను బయటకి వచ్చాడు, అతని మీద సన్నివేశాలు తీయాల్సి ఉందని అంటున్నారు. రష్మిక మందన్న ఇంకా పూర్తిగా ఈ సినిమా షూటింగ్ లో పాల్గొనలేదని, ఆమె మీద చిత్రీకరించాల్సింది చాలా ఉందని అంటున్నారు. అలాగే పాటలు కూడా చిత్రీకరించాలి. అందుకని అనుకున్న విధంగా ఆగస్టు 15కి రాలేరని పరిశ్రమలో టాక్ నడుస్తోంది.ఇలా అన్ని సినిమాలు విడుదల తేదీల్లో మార్పులు ఉండొచ్చు అని పరిశ్రమలో కొన్ని రోజుల నుండి చర్చ జరుగుతోంది.